

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 13, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ప్రభుత్వాల ప్రోత్సాహం

- జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్

**ఖమ్మం, మే 12:** ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం - తయారీ సంస్థలు క్రమబద్ధీకరణ క్రింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం ప్రభుత్వాలు వివిధ పథకాల కింద అందిస్తున్న తోడ్పాటు గురించి ఈ సందర్భంగా ఔత్సాహికులకు అధికారులు అవగాహన కల్పించారు. బ్యాంకుల నుండి సబ్సిడీతో కూడిన రుణ సదుపాయం పొందేందుకు కనీస అర్హతలు, విధివిధానాల గురించి తెలియజేశారు. సూక్ష్మ పరిశ్రమల స్థాపన కోసం ఉపయుక్తంగా నిలిచే అధునాతన యంత్ర పరికరాల గురించి ఈ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైనందున జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం 35% సబ్సిడీతో కూడిన రుణాన్ని మంజూరు చేస్తుందన్నారు. ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల క్రింద తోడ్పాటును అందిస్తున్నాయని ఆయన తెలిపారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పరిశ్రమలను విరివిగా ఏర్పాటు చేసినట్లయితే అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రజలకు కూడా ఆహార ఉత్పత్తులు వారి అవసరాలకు సరిపడా అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. స్వయం సహాయక సంఘాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘాలు ఆర్థికంగా బలపడ్డప్పటికి, ఒక స్థిర వ్యాపారం లా కాకుండా రెగ్యులర్ ఖర్చులకు వినియోగిస్తారని, ఒక ఉత్పత్తికి వినియోగించి అభివృద్ధి చెందాలన్నారు. స్వయం సహాయక సంఘాలు డ్రోన్స్, హార్వెస్టర్ తదితరాలు తీసుకొని, రైతులకు కిరాయికి ఇవ్వాలన్నారు. మినీ రైస్ మిల్, దాల్ మిల్, కారంపొడి తయారీ ఇలా చాలా రకాల యూనిట్లు ఉన్నట్లు, ఆయా ప్రాంతాలను బట్టి, ఆ ప్రాంతాల్లో దొరికే ముడి వనరులను బట్టి యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. 10 శాతం లబ్దిదారుడి వాటా, 35 శాతం సబ్సిడీ, 55 శాతం బ్యాంకు ఋణంతో ఒక పరిశ్రమ స్థాపనకు యోచన చేయాలన్నారు. ఒక లబ్దిదారునికి రూ. 16 లక్షల వరకు అవకాశం ఉన్నట్లు, గ్రూపులుగా రూ. 4 కోట్ల వరకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. వినూత్నంగా ఆలోచించాలని, యూనిట్ విజయవంతంగా ఉండేట్లు కార్యాచరణ చేయాలని, డిమాండ్ ఉన్న యూనిట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. చైనా నుండి ఇక్కడికి వచ్చి మిరప ఫ్యాక్టరీల ఏర్పాటు చేస్తున్నారని మనమే ఎందుకు ఏర్పాటు చేయకూడదని ఆయన తెలిపారు. సాంకేతిక సహకారాన్ని అధికారులు అందిస్తారని కలెక్టర్ అన్నారు.



మామిడి పండ్ల నుండి పల్ప్, రసం తయారు చేయొచ్చని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పెట్టుబడి కలిసొస్తుందని ఆయన తెలిపారు. దీంతో సంఘాలకు, రైతులకు లాభం చేకూరుతుందని, ఈ దిశగా గ్రూపుల, సమాఖ్యలలో చర్చ పెట్టాలని, యంత్రాల సరఫరాదారుల ఫోన్ నెంబర్లు తీసుకొని, యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిశ్రమల జిఎం లు అజయ్ కుమార్, సీతారాం, ఖమ్మం డిఆర్డీవో విద్యాచందన, భద్రాద్రి కొత్తగూడెం ఎల్డిఎం రాంరెడ్డి, రాష్ట్ర ఫుడ్ ప్రాసెస్సింగ్ సొసైటీ ప్రతినిధి సంజీవ్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటి గడీలే.... నేటి ఫామ్ హౌస్‌లు

- కేసీఆర్ వెలిగిపోతుండు.. తెలంగాణ ప్రజలు నలిగిపోతుండ్రు
- తెలంగాణలో సీలింగ్ యాక్ట్ అమల్లో ఉందా? లేదా?
- కమిషన్ల కోసం ప్రాణహితను చంపేసిన కేసిఆర్
- చందన వెల్లి భూ పరిహార పంపిణీ అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి
- ప్రాణహితను చంపేసిన సీఎం కేసీఆర్
- పార్టీ మారితే చాలా.. ప్రజల అవసరాలు మంత్రి సబితకు పట్టవా?
- రంగారెడ్డి జిల్లా ప్రజలకు సాగునీరు ఇవ్వకుంటే ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్‌కు లేదు
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క





పాదయాత్ర నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఫాం హౌస్ ల పేరిట నాటి గఢీల పునర్నిర్మానం జరుగుతున్నదని, ఇది తెలంగాణ పునర్నిర్మాణం ఎట్లా అవుతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్కసీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. శుక్రవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేవెళ్ల నియోజకవర్గం ఐతాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి తో కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ను మోడల్‌గా తీసుకున్న ఆయన తాబేదారులైన ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో వందల ఎకరాల్లో ఫాం హౌజుల పేరిట గడీలు నిర్మాణం చేసుకొని విలాసవంతమైన భవనాలు నిర్మించుకోవడాన్ని చూస్తుంటే.. రాష్ట్రంలో భూసంస్కరణల చట్టం, సీలింగ్ యాక్ట్ అమలులో ఉందా? లేదా? ప్రశ్నార్థకంగా మారిందా అన్న అనుమానం వ్యక్తం అవుతుందన్నారు.

3వ పేజీలో..

# నాటి గడీలే.... నేటి ఫామ్ హౌస్‌లు

**కేసీఆర్ వెలిగిపోతుండు.. తెలంగాణ ప్రజలు నలిగిపోతుండ్రు**

**తెలంగాణలో సీలింగ్ యాక్ట్ అమల్లో ఉందా? లేదా?**

**కమిషన్ల కోసం ప్రాణహితను చంపేసిన కేసిఆర్**

**చందన వెల్లి భూ పరిహార పంపిణీ అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి**

**ప్రాణహితను చంపేసిన సీఎం కేసీఆర్**

**పార్టీ మారితే చాలా.. ప్రజల అవసరాలు మంత్రి సబితకు పట్టవా?**

**రంగారెడ్డి జిల్లా ప్రజలకు సాగునీరు ఇవ్వకుంటే ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ కు లేదు...సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

పాదయాత్ర నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఫాం హౌస్ ల పేరిట నాటి గడీల పునర్నిర్మానం జరుగుతున్నదని, ఇది తెలంగాణ పునర్నిర్మాణం ఎట్లా అవుతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సీఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. శుక్రవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేవెళ్ల నియోజకవర్గం ఐతాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి తో కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ను మోడల్ గా తీసుకున్న ఆయన తాబేదారులైన ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో వందల ఎకరాల్లో ఫాం హౌజుల పేరిట గడీలు నిర్మాణం చేసుకొని విలాసవంతమైన భవనాలు నిర్మించుకోవడాన్ని చూస్తుంటే.. రాష్ట్రంలో భూసంస్కరణల చట్టం, సీలింగ్ యాక్ట్ అమలులో ఉందా? లేదా? ప్రశ్నార్థకంగా మారిందా అన్న అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఐతాబాద్ మండలం చందనవెల్లి లో పేద ప్రజలు సాగు చేసుకోవడానికి సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన రెండు వేల ఎకరాల భూములను పంపిణీ చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెజ్ పేరిట ఆ భూములను తిరిగి వెనక్కి తీసుకొని భూమిలేని పేదలుగా మార్చిందని మండిపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ అనేక గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు పంపిణీ చేసిన లక్షల ఎకరాల భూమిని బిఆర్ఎస్ ప్రభుత్వం సెజ్ ల పేరిట సంపన్నుల కట్టబెట్టేందుకు బలవంతంగా తీసుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.



"ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు దండం పెడుతున్న. మీరు ఎవరికీ ఏం చేయాల్సిన అవసరం లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంచిన భూములను వాళ్లకు వదిలేస్తే అదే మీరు చేసే మేలు. ఆ భూముల పైన వాళ్లు, వాళ్ల తరాలు బతికే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి భూ సంపద ఇచ్చింది. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమి విలువ ప్రస్తుత ఎంతో ఉందో కూడా తెలియని అమాయకులైన ప్రజలను బెదిరించి భూములు గుంజుకోకండి" అని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపద దోపిడీ చేస్తున్న ముఖ్యమంత్రి కుటుంబమే వెలిగిపోతుందని నాలుగు కోట్ల ప్రజలు రాజ్య హింసలో నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చందనవెల్లి గ్రామంలో సెజ్ పేరిట సేకరించిన రెండువేల ఎకరాల్లో అధికార పార్టీ నాయకులు, అధికారులు కుమ్మకై రెవిన్యూ రికార్డులను మార్చి అవకతవకలకు పాల్పడి పరిహారం అర్హులైన వారికి మొత్తం అందకుండా సగమే ఇచ్చి మిగతా డబ్బులు టిఆర్ఎస్ నాయకులకు లబ్ధి చేకూరే విధంగా వ్యవహరించినట్టు ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విజిలెన్స్ లేదా సిఐడితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అవకతవకలకు అవినీతికి పాల్పడినట్లు తేలితే అధికారులపై కఠినమైన శిక్షలు తీసుకోవాలని కోరారు.

ఈ అవకతవకల్లో ఆనాటి జాయింట్ కలెక్టర్, ఆర్ డి ఓ, ఎమ్మార్వో స్థానిక టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉన్నట్టు ప్రజలు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. అధికారులు చేసిన తప్పులపై రికవరీ చేయాలని ఆనాటి కలెక్టర్ ఆదేశించిన ఇప్పటివరకు అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అమలు కాకుండా ఉండటం బాధాకరమన్నారు.

చందన వెల్లి భూ నిర్వాసితుల పక్షాన సంబంధిత దర్యాప్తు సంస్థలకు సీఎల్పీ నేతగా తాను లేఖ రాస్తానని, గవర్నర్ ని కూడా కలుస్తామని, అవసరమైతే రాష్ట్రపతికి కూడా ఈ అవకతవకలపై లేఖ రాస్తానని వెల్లడించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలు భూ బకాసురులుగా మారి ప్రజల సంపదను లూటీ చేసే పాలన తెలంగాణలో అవసరం లేదన్నారు. హైదరాబాద్ చుట్టూ వివాదాస్పదంగా ఉన్న వేల ఎకరాల భూములను ప్రభుత్వ పెద్దలు దోపిడీ చేయడానికి ధరణి స్కిం ను స్కామ్ గా మార్చిన ధరణి రూపకర్త, మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ వి ఆర్ ఎస్ తీసుకున్న తర్వాత తిరిగి ప్రభుత్వం చీఫ్ అడ్వైజర్ గా తెచ్చుకోవడం భూ కుంభకోణాల నుంచి కాపాడుకోవడం కోసమేనని స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. సోమేశ్ కుమార్ చీఫ్ అడ్వైజర్ పదవిలో ఉంటే ధరణితో ప్రజల భూములు మాయమయ్యే ప్రమాదం ఉందన్నారు. గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన పేదలకు భూమిపై హక్కులేకుండా చేసేటువంటి కుట్రలు చేసేటువంటి సోమేష్ కుమార్ ను తక్షణమే చీఫ్ అడ్వైజర్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.



**ప్రాణహిత ప్రాణం తీసిన కేసిఆర్**

రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేసిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రాణాన్ని సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే తీసివేశారని అన్నారు. కేవలం పదివేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రాణహితను పూర్తిచేస్తే మొదటి మూడు సంవత్సరాల్లోనే 17 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేదని, కమిషన్ల కోసం రీ డిజైన్ చేసి 10 ఏండ్లు కావస్తున్న ఈ ప్రభుత్వం తెలంగాణలో ఒక ఎకరానికి కూడా సాగునీరు అదనంగా ఇవ్వలేదని వివరించారు. రంగారెడ్డి జిల్లాకు జూరాల నుంచి



నీళ్లు ఇస్తామని కొన్నాళ్లు, పాకాల నుంచి ఇస్తామని మరికొన్నాళ్లు, రంగారెడ్డి పాలమూరు ఎత్తిపోతల ద్వారా నీళు ఇస్తామని, కుర్చీ వేసుకుని అక్కడే ఉండి పనులు చేయిస్తానని చెప్పిన కేసీఆర్ పదేళ్లు కావస్తున్న కృష్ణ నుంచి రంగారెడ్డి జిల్లాకు

చుక్క నీరు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు వద్ద మొదటి పంపు నిర్మాణమే ఇంకా కాలేదన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ భూసేకరణ జరగలేదన్నారు.

**ప్రజల నమ్మకాన్ని పణంగా పెట్టి పార్టీ మారి వంచన చేసిన మంత్రి సబిత**

"ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం ఆనాడు ప్రస్తుత మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా పోరాటం చేసిందని బిఆర్ఎస్ లోకి వెళ్లి మంత్రి పదవి పొందిన తర్వాత ప్రాణహితను వదిలేయడం దురదృష్టకరమన్నారు. టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన తర్వాత సబితా ఇంద్రారెడ్డి ప్రాణహితను వదిలారా? చేవెళ్లను వదిలారా? రంగారెడ్డి జిల్లా ప్రజల ఆకాంక్షలను వదిలేశారా? మీకు పదవి ఉంటే చాలా? ప్రజల సాగు తాగునీరు అవసరం లేదా? ప్రజల అవసరాల కోసం చాలామంది ప్రజాప్రతినిధులు మంత్రి పదవులకు రాజీనామా చేశారని, సబితా ఇంద్రారెడ్డి మాత్రం ప్రజల నమ్మకాన్ని పణంగా పెట్టి మంత్రి పదవి కోసం పార్టీ మారడం, ఓట్లు వేసిన ప్రజలను వంచన చేయడమే" అని భట్టి తీవ్రంగా మండిపడ్డారు. 10వ తరగతి పరీక్ష ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలో అత్యంత స్వల్పంగా రావడం బాధ్యత కలిగిన మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి కనిపించడం లేదన్నారు. ప్రాణహితను చంపేసిన ప్రభుత్వం పైన రంగారెడ్డి జిల్లా ప్రజలు ఇప్పటికైనా కళ్లు తెరిచి పాలమూరు రంగారెడ్డి నీళ్ల కోసమైనా పోరాటం చేయాలన్నారు. కృష్ణ గోదావరి నీళ్లను రంగారెడ్డి జిల్లాకు తీసుకురాకుంటే వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను నీళ్ల కోసం నిలదీయాలని, అవసరమైతే వచ్చే ఎన్నికల్లో ఓడించినప్పుడే రంగారెడ్డి జిల్లాకు నీళ్లు వచ్చి న్యాయం జరుగుతుందని అన్నారు.



# నవచైతన్య సేవలు వెలకట్టలేనివి



ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్ డైరెక్టర్లు రాగం శ్రీను, బొల్లిపొగు సురేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసుదేవరావు, డి.సి.సి.బి డైరెక్టర్ చల్లగుళ్ళ కృష్ణయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్ రఫీ, మల్లూరు అంకమరాజు, నాయకులు దొడ్డాకుల గోపాలరావు, కంటే అప్పారావు, ముదిగొండ రామారావు, ఎండీ గఫార్, ఎస్. కె యాకుబ్, దాసు, రావుల అవినాష్, యాస లత తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి, మే 12, కెరటం న్యూస్**

నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావం నాటి నుంచి వివిధ రూపాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక జలగం నగర్ కు చెందిన పామర్తి శిరీష కు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా రూ. 35 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మానవతా విలువలతో కరోనా కష్టకాలంలో నవ చైతన్య స్వచ్ఛంద సంస్థ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఉన్నత విలువలతో ఏర్పాటైన స్వచ్ఛంద సంస్థ సమాజంలో అవసరార్థులను గుర్తించి చేయూతని అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్ మాట్లాడుతు సేవా భావంతో నవచైతన్య నిర్వహిస్తున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. సమాజంలో నవ చైతన్య స్వచ్ఛంద సంస్థ కూ మంచి గుర్తింపు ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.




## బిజెపి తీరుతో దేశానికి ప్రమాదం

### పోడు భూములు, జేపిఎస్ తదితర సమస్యలను పరిష్కరించాలి

### జూన్ 4న కొత్తగూడెంలో బహిరంగ సభ

### మీడియా సమావేశంలో కూనంనేని

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

బిజెపి తీరుతో దేశానికి అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. బిజెపి వ్యవహరిస్తున్నతీరు రావణ చేష్టలను గుర్తుకు తెస్తున్నాయని బిజెపికి చెందిన నాయకుడు, ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ వేధింపులకు పాల్పడిన కనీస చర్యలు తీసుకోలేని స్థితిలో బిజెపి ఉందన్నారు. అఘాయిత్యాలకు పాల్పడిన వారిని, హత్యలకు పాల్పడిన వారిని యథేచ్ఛగా వదిలేస్తున్నారని మిల్కిబాన్, నరోడా ఘటనలే ఇందుకు ఉదాహరణలని ఆయన తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కర్నాటక ఎన్నికల ప్రచార సందర్భంగా మోడీ వ్యవహరించిన తీరు సరైంది కాదని భజరంగ్ దళ్ పేరుతో భజనలు చేయాలని ఆదేశించడం సరైంది కాదన్నారు. బిజెపికి పతనం ప్రారంభమైందన్నారు. ఎన్నికల్లో పొత్తు పరస్పర అవగాహనపై ఆధారపడి ఉంటుందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. బిజెపి తమ ప్రథమ శత్రువన్న విషయాన్ని ఈ సందర్భంగా మరోమారు గుర్తు చేశారు.

**జూన్ 4న బహిరంగ సభ:**

జూన్ నాలుగున కొత్తగూడెంలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు సాంబశివరావు తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, జాతీయనాయకులు కె. నారాయణ, చాడ వెంకటరెడ్డి, అజీజ్ పాషా, వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, పదో తరగతి విద్యార్థినిలను అభినందించిన సండ్ర



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

సత్తుపల్లి పట్టణంలో త్రివేణి పాఠశాలలో చదువుతూ ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 10/10 %GPA% సాధించిన సిహెచ్ స్ఫూర్తి, డి . చెర్సీ, పి . జ్వాలిత, ఎం. ఆమృతవర్షిని, షేక్స. లీమా లను, ఇటీవల విడుదలైన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో గాయత్రీ జూనియర్ కళాశాలలో చదువుతూ ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో 466/470 మార్కులు సాధించి స్టేట్ థర్డ్ సాధించిన పడిగల రుష్మిత, కంచు స్నేహ, ఇంటర్ ద్వితీయ సంవత్సర సీఈసీ విభాగంలో 978/1000 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకు గెలిచిన కే. శ్రీనిజ లను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు సత్తుపల్లిలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలి పారు. రానున్న కాలంలో ఉన్నత మార్కుల తో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తు న్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సండ్ర విద్యార్థులకు భరోసా కల్పించారు.

## ఉపాధి కూలీలకు గౌరవ వేతనం రోజుకు 600 ఇవ్వాలి

### పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి- వ్యకస జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు

**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్**



ఉపాధి కూలీలకు రోజుకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని గోళ్ళపాడు,గోళ్లపాడు తండా గ్రామాలలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పొన్నం సందర్శించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా గౌరవ వేతనం రోజుకు 600 చెల్లించాలని,పని దినాలను సంవత్సరంలో 200 రోజులు కల్పించాలని, మే నెలలో ఎండలు విపరీతంగా ఉన్నందున పని ప్రదేశాలలో టెంట్లు,మంచినీటి సౌకర్యం,మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. బియ్యంతో పాటుగా నిత్యవసర వస్తువులను ఉపాధి కూలీలకు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఉపాధి కూలీలతో మండల పరిషత్ కార్యాలయాలను,కలెక్టరేట్ భవనాన్ని ముట్టడించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,నాయకులు కొండం కరుణాకర్,చామకూరి రత్నం,చామకూరి రాంబాబు,బానోత్ బద్యా,తేజవత్ శ్రీను,ధరావత్ రమేష్,పంతులు నాయక్, విజయమ్మ, వెంకటలక్ష్మి, రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు పొంగులేటి ఆశీర్వాదం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలేరు, ఖమ్మం, వైరా నియోజవకవర్గాలను సందర్శించారు. ఆయా నియోజకవర్గ మండలాల్లోని గ్రామాల్లో జరిగిన పలు వివాహా వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీం- ్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు.

**తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన పొంగులేటి**

రఘునాథపాలెం మండలం గణేశ్వరంలో తడిసిన వరిధాన్యాన్ని పొంగులేటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లాల్లో ఉన్న పరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**గ్రూప్ 4 ఉచిత శిక్షణకు పొంగులేటి ఆర్థికసాయం**

ఐ రైజ్, జెయస్ఆర్ స్టడీ హాల్ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణా ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 4 అభ్యర్థుల ఉచిత శిక్షణ కు పొంగులేటి ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్తులోనూ నిరుద్యోగ యువతకు తనవంతు తోడ్పాటు అందజేస్తానని హామీ ఇచ్చారు.

## పిడుగు పడిన ఇంటిని పర్శిలించిన వైరా నియోజకవర్గ పిసీసీ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**



వైరా మున్సిపాలిటీ పరిధిలో 01 వ వార్డు లో నిన్న కురిసిన అకాల వర్షం, గాలిదుమ్ములతో పాటు మడలంలో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షం పడినది వైరా మున్సిపాలిటీ పరిధిలో 01వ వార్డులో పెంతుకొస్తు చర్చ పాస్టర్ అజరయ్య గారి ఇంటిపై పిడుగు పడి ఇంటి పై కప్పు దొంసమైంది అది చూసి సంబంధిత అధికారి మండల తహాశీల్దార్ గారికి ఫోన్ చేసి మాట్లాడి సమస్యను వివరించిన మాలోత్ రాందాస్ నాయక్ అదేవిధంగా నియోజకవర్గంలో గాలిదుమ్ములతో పిడుగు పడిన దొంసమైన ఇళ్లకు వెంటనే నష్టపరిహారం అందించాలని వాళ్ళకి రెండు పడకల గది ఇల్లు మంజూరు చేయాలని మాలోత్ రాందాస్ నాయక్ గారు డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ రాము, బోళ్ళ గంగారావు, పనితి శ్రీను, పల్లపు కొండలు,కొమరనేని కిరణ్, తేళ్లూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం సానుభూతిపరుడు మృతి

### నివాళులర్పించిన తమ్మినేని

**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్**



మండలంలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరుడు పసుపులేటి వెంకన్న (50) శుక్రవారం మృతి చెందారు. వెంకన్న మృతదేహంపై సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తమ్మినేని తెలిపారు. మృతునికి భార్య మల్లమ్మ,కుమారుడు,కుమార్తె ఉన్నారు. వెంకన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్,మండల నాయకులు తోట పెద్ద వెంకటరెడ్డి,తాటి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ పొన్నం సంగయ్య,సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి రేగల రామయ్య,కాసాని వెంకన్న, పుల్లయ్య,శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.